
APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 18-01-2025 | సంపుటి : 15 | సంచిక : 186 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



31నుంచి బడ్జెట్ సమావేశాలు

2లో



ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం

2లో

# స్కిల్ వర్సిటీకి సింగపూర్ నాలెడ్జ్

## టెక్నికల్ సహకారంపై అంగీకారం

### ఎస్‌టీఈ యూనివర్సిటీతో ఎంఓయూ.. సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే




స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు

మిగతా 2వ పేజీలో...



# ఆరు గ్యారెంటీలని అర గ్యారెంటీ అమలు

- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్



**రంగారెడ్డి- నీలగిరివార్త :**
కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ

మిగతా 2వ పేజీలో...



# ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

- జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి
- భారత్ మొబిలిటీ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టిసారిస్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు.

2లో



# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

- కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం
- విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్ధమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు.

2లో

# ఏపీలో ఆ భూములేవి?

- నిషేధిత జాబితా నుంచి 7లక్షల ఎకరాలు తొలగింపు
- అధ్యయనానికి కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు
- ధాన్యం కొనుగోలు కోసం 700 కోట్లకు గ్యారెంటీ
- 62 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటు
- ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ టారిఫ్ తగ్గింపు
- పోలవరం డయాఫ్రామ్ వాల్ నిర్మాణానికి ఆమోదం
- అమరావతి పనులకు వేగంగా నిర్ణయాలు
- విశాఖ స్టీల్‌కు ఆర్థిక ప్యాకేజీతో కేంద్రానికి కృతజ్ఞతలు
- ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు



**అమరావతి- నీలగిరివార్త :**
నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు ఎపి కేబినెట్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. వైకాపా హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. వచ్చే కేబినెట్ భేటీలోపు భూముల అవకతవకలపై నివేదిక ఇవ్వాలని ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని సత్యసాయి, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో నిషేధిత జాబితా నుంచి భారీగా భూములు తొలగించినట్లు ప్రభుత్వం దృష్టికి

మిగతా 2వ పేజీలో...



# అర్హులందరికీ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్- నీలగిరివార్త :
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి ,రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,

మిగతా 2వ పేజీలో...

# బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం



- ఇది ముమ్మాటికీ నాటి కెసిఆర్ ప్రభుత్వ విజయం
- ప్రకటనలో వెల్లడించిన మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేష్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు.. ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ విజయమే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి నుంచి సెక్షన్ 3 ప్రకారం నీళ్లు కేటాయించాలని కేసీఆర్ పట్టుబట్టారని పేర్కొన్నారు. తాజాగా ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని హరీష్ రావు తన ప్రకటనలో తెలిపారు. దీన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. అసలు ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89 తెచ్చిందే కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ అని గుర్తు చేశారు హరీష్ రావు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందే కాంగ్రెస్ అని విమర్శించారు. ఆ తప్పిదాన్ని సరిదిద్దేందుకు బీఆర్ఎస్‌కు పదేళ్ల కాలం పట్టిందన్నారు. కృష్ణా నదిలో న్యాయమైన వాటా దక్కే వరకు బీఆర్ఎస్ రాజీలేని

మిగతా 2వ పేజీలో...



# ఉద్యోగుల పనితీరుపై నిఘా ఉండాల్సిందే

- ఏపీ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయం

2లో

# ప్రజల దృష్టిని మళ్లించేలా రాజకీయ ఎత్తుగడలు

- కేసులపై ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న కెటిఆర్
- రైతు భరోసాపైనా రాజకీయ ధర్నాలు
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రజల దృష్టిని మళ్లించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పోరాటం చేయడంతోనే కాంగ్రెస్ రైతుభరోసా ఇచ్చిందని చెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చురకలంటించారు. అందుకే బిఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడు తోందని, ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని, అయితే తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు రేసు నుంచి దృష్టి మరల్చే



మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 18-1-2025





## ఎన్ టీ ఆర్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలి : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల నీలగిరి వార్త జనవరి 17:

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని బాపట్ల శాసనసభ్యులు వేగేషన నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. అదే విధంగా ఎన్ టీ ఆర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించాలని, విగ్రహాలు లేని చోట చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించాలని కోరారు. ఈ వర్ధంతి కార్యక్రమాలలో నియోజకవర్గంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నరేంద్ర వర్మ కోరారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 17.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు శుక్రవారం ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్లో ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఆటోలలో, ఇతర వాహనాలలో, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే, కఠిన చర్యలు తప్పవని అన్నారు. పెద్ద దోర్నాల మండల పరిధి లోఉన్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించామన్నారు. వాహనం నడిపేటప్పుడు వేగం కన్నా, ప్రాణం మిన్న అని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. మరియు వలస కూలీలను తరలించేటప్పుడు, ఆటోలో పరిమితికి మించితే కఠిన చర్యలు తప్పవని ఆటో దయవలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల ఎస్ఐ వి. మహేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ తరలి రండి, రక్తదానం చేసి ప్రాణాలుకాపాడుదాం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త. జనవరి 17.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుదామని పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ సినిమాకు కథానాయకుడు, రాజకీయాలకు మహా నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప క అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా, వారి స్మృతికి నివాళులు అర్పిస్తూ, ఎర్రగొం డపాలెం నియోజకవర్గం, ఎర్రగొండపాలెం పట్టణంలో 18-1ు2025 శనివారం ఉదయం 9 గంటలకు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పిద్దాం అని అన్నారు. అనంతరము తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లెజెండరీ డొనేషన్ క్యాంపు ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడ మైనది. కావున పెద్ద దోర్నాల మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బి. జే. పి.పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని దోర్నాల మండల టిడిపి కన్వీనర్ ఏరువ. మల్లికార్జున రెడ్డి కోరారు.

## పెద్ద బొమ్మలాపురం, చిన్న గుడిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



పెద్దదోనాల నీలగిరి వార్త జనవరి 17.

ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం, పెద్ద బొమ్మలాపురం, చిన్న గుడిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగు చేసిన మిరప పంటలను సందర్శించి, రైతులకు సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రబి కాలంలో సాగుచేసిన ప్రతి రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని అన్నారు. మరియు ఈ కేవైసీ తప్పకుండా చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ వారు రైతులకు మిరప పంటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఓ. చైతన్య కుమార్, వి. హెచ్.ఎ.నీలా నాయక్, వి.ఏ.ఏ. హరిజన నాయక్, ఏ.పీ.సి న్.ఫ్. సిబ్బంది కర్ర.రాములు, రాజయ్య, కాశయ్య, ఆనందరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## పూలచింత గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఉప్పొంగిన అభిమానం





నందవరం నీలగిరి వార్త (17 జనవరి)

నందవరం మండలం పూలచింత గ్రామంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ 2000 వేల మంది ఆధ్వర్యంలో మహా మేధావి, న్యాయ కోవిదుడు,వేగుచుక్క,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మొదటి గా పూలచింత గ్రామం ఊరి బయట నుండి జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులకు డప్పుల దరువుతో, బానసం చాలతో, పూలతో, ఊరు మొత్తం అంబేద్కర్ నినాదముతో పూల వర్షం కురిపించి, భారీ ర్యాలీ తిరిగి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి, జై భీమ్ ఎంఆర్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మరియు మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు,పూలచింత గ్రామ సర్పంచ్ బండే గురు స్వామి, టీడీపీ స్సి సెల్ ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు మద్రి దావీదు, పూలచింత మాజీ సర్పంచ్, రాజశేకర్లు విగ్రహావిష్కరణ చేయడం జరిగింది.నేడు ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే భారతదేశమంత చీకటిగా ఉండేదని భారతదేశంలో వెలుగు కోసం కుటుంబాన్ని త్యాగం చేసుకున్నారని కొనియాడి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సహాయము వలన ఎంతోమంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి కులాలుకు ఫలాలు వచ్చాయి. కనిపించిన దేవుని కొరకు ఎన్నో మొక్కలు మొక్కుతారు కనిపించే మానవ దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొరకు ఎన్నో మొక్కలు మొక్కాలని, త్యాగ ఉద్యమాలకు సిద్ధపడి రాజ్యాధికారం సాధించుకొని, రాబోయే రోజుల్లోనే అంబేద్కర్ విగ్రహం నిలబెట్టేది మేజర్ పంచాయతీ నందవరం గ్రామంలోనే. నందవరం గ్రామంలో కులవివక్షత, అంటరానితనం, రెండు గ్లాసులు పద్ధతి, అణిచివేత రోజు రోజుకు పెట్రేగిపోతుంది. ఇతర కులాలు ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు, కేసులు పెట్టిన, బానిస గోడలను బద్దలగొట్టి నిలువెత్తున జ్ఞానం అంబేద్కర్ విగ్రహం నిలబెట్టడం తధ్యం. పూల చింత గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నిలబెట్టడంతో ప్రతి గడప పండుగ చేసుకొని, అంబేద్కర్ అభిమానం అంతులేని ఆనందముతో పిల్లలు,యువత,పెద్దలు, మహిళలు, చిన్నారులు, జై భీమ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జై భీమ్ %వీ=ూా% నాయకులకు వీర అభిమానం చాటారు. పూలచింత గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి బీసీ , మైనారిటీ, ఓ సి కులాలు, పూలచింత జై భీమ్ నాయకులు ఎంతో సహకరించారు, ఈ గ్రామ ఆదర్శం ఇతర గ్రామాలు తీసుకోవాలి ఇంత ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన జై భీమ్ %వీ=ూా% రాష్ట్ర, జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాను . రాబోయే రోజుల్లో మీ సహకారంతో మరెన్నో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తానని మాట్లాడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కోడుమూరు వ్యక్తులు మృతి



కోడుమూరు నీలగిరి వార్త (17 జనవరి)

పాలకుర్తి గ్రామ సమీపంలో కొద్దిసేపటి క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. కోడుమూరు పట్టణానికి చెందిన బండ శ్రీనివాసులు, సోమశేఖర్, ఐడియా శ్రీను మృతి చెందారు. కర్నూలు నుండి వీరు పట్టు చీరల వ్యాపారం ముగించుకొని తిరిగి కార్లో కోడుమూరు కు వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొనడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరిని కోదుమూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మరో ఇద్దరు మృతి చెందారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భక్తులకు టీటీడీ కీలక సూచనలు

నీలగిరి వార్త జనవరి 17 :

తిరుమలలో వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల పంపిణీ నేటితో ముగియనున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ నెల 19తో వైకుంఠద్వార దర్శనం ముగుస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ నెల 20న దర్శనం చేసుకునే భక్తులను సర్వదర్శనం క్యూలైన్లో మాత్రమే అనుమతిస్తామని తెలిపింది. ఈ నెల 20న ప్రోటోకాల్ భక్తులను మినహాయించి వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసింది. వీటిని దృష్టిలో పెట్టుకుని భక్తులు సహకరించాలని అధికారులు కోరారు.



## నిరుపేద మహిళకు బియ్యం పంపిణీ



బాపట్ల నీలగిరి వార్త జనవరి 17 :

బాపట్ల జిల్లా, బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం ఇందిర నగర్ కు చెందిన నిరుపేద మహిళకు శుక్రవారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు, కర్లపాలెం ఉపసర్పంచ్ పఠాన్ అహమ్మద్ బాషా 10 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహమ్మద్ బాషా మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు,దుప్పట్లు,అనారోగ్యంతో ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్.ఇబ్రహీం,షేక్.హబీబ్,షేక్. బహదూర్ బాషా, షేక్.జిలాని తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు రామస్వామికు నివాళులు అర్పించిన రావు సుబ్రహ్మణ్యం



బాపట్ల నీలగిరి వార్త జనవరి 17 :

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,కవిరాజు త్రిపురనేని రామస్వామి వర్ధంతి సందర్భంగా శుక్రవారం నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం విజయవాడ ప్రెస్ క్లబ్ లో రామస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నేతి మహేశ్వరరావు,కొండలరావు, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్



ఢిల్లీ.. నీలగిరి వార్త జనవరి 17.

జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం.. తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము..ఫిబ్రవరి 1న కేంద్రం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్..ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్న సమావేశాలు..మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు..



మార్కాపురం నీలగిరి వార్త :

తిప్పన బోయిన మల్లికార్జున మండలం రాయవరం లోని రైల్వే బ్రిడ్జి వద్ద రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య. మృతుడు పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన వెన్నా నారాయణరెడ్డి కుమారుడు వెన్నా తిమ్మారెడ్డి గా గుర్తింపు. మానసిక స్థితి సరిగా లేదని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



బాపట్ల నీలగిరి వార్త జనవరి 17 :

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. 76 వ గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. గణతంత్ర దినోత్సవం కోసం పోలీసు కవాతు మైదానాన్ని సిద్ధం చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. పోలీసు కవాతు నిర్వహించేలా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ సీ సీ, స్కాట్ విద్యార్థుల ప్రదర్శన నిర్వహణను పోలుసులు పర్యవేక్షించాలని అన్నారు.

## ఏపీలో భూముల రీ సర్వే.. రీ స్టార్ట్



అమరావతి :నీలగిరి వార్త జనవరి 17 :

ఏపీ రాష్ట్రంలో భూముల రీ సర్వే మళ్లీ మొదలైంది. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామంలో ఈ నెల 10 నుంచి ప్రభుత్వ భూముల్ని కొలుస్తున్నారు. 20వ తేదీ నుంచి ప్రైవేట్, వ్యవసాయ భూములకు కొలతలు వేస్తారు. తర్వాత మిగిలిన గ్రామాల్లోనూ రీ సర్వే చేపడతారు. ఈ మొత్తం ప్రక్రియను నాలుగు నెలల్లో పూర్తి చేయనున్నారు.

## శ్రీ వీరభద్రుడికి త్రిశూలస్నానం



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ జనవరి 17:**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున స్వామివారికి విశేషంగా అష్ట బైర వార్చన. నిత్య పాసన? రుద్ర హెూమం, మహా పూర్ణహుతి నిర్వహిస్తూ కుంభ ఉద్వాసన,, మహా కుంభాభిషేకం మరియు వీరభద్రుడికి పల్లేరం నిర్వహిస్తూ మేళతాళాల నడుమ భక్తుల కోలాటాల మధ్య పవిత్ర పుష్కరిణి వద్దకు చేర్చి అర్చన నీరాజనం మంత్ర పుష్పాలు సమర్పించి శ్రీ వీరభద్రుడి త్రిశూల శూలానికి దివ్య మంగళ పవిత్ర స్నానాలు నిర్వహించారు ఈ యొక్క స్వామి వారి త్రిశూల స్నానంలో భక్తులు పాల్గొనడం వలన శరీరాగ్ మతలు, శత్రు, రుణ బాధలు, దరిచేరకుండా ఆరోగ్య దాయకంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా ఈవో కిషన్ రావు సిఐ పులి రమేష్ ముల్కనూర్ ఎస్సై సాయిబాబా,ఆలయ అర్చకులుమొగిలిపాలెంరాంబాబువినయ్,భక్తులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



**భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్ జనవరి 17:**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం భీమదేవరపల్లి మండలంలోని శ్రీ కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు మకర సంక్రాంతిని పురస్కరించుకుని శుక్రవారం రోజున జనగం ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం రోజున సందర్శించారు ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం, గుమ్మడికాయతో ఘనసాగతం పలికారు అనంతరం ఆయన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో గుమ్మడికాయ కోర మీసాలు సమర్పించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం పళ్ల గారుస్వామి వారి ఆశీర్వచనం స్వీకరించి తీర్థప్రసాదాలు అందుకున్నారు శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి గురించి మాట్లాడుతూ వీరభద్రుడు కోరిన వరాలు ఇచ్చి కొంగుబంగారాన్ని ఇచ్చే గొప్ప దేవుడని ఈ సంవత్సరం కూడా ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని ఆ వీరభద్రుని ప్రార్థిస్తున్నానని తెలిపారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి చాట సరిత మండల పార్టీ ఇన్చార్జి భూపతి రాజు మాజీ వైస్ ఎంపీపీ సంపత్ దేవేందర్ మహమ్మద్ జానీ టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## బైపాస్ రోడ్లను నిర్మించారని రోడ్ సైడ్ ఓపెన్ మోర్లు నిర్మించారని సిపిఐ కడారి రాములు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**
సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ దేవస్థానం దక్షిణ కాశీగా పెరుగాంచిందని ఇక్కడికి ప్రతి సంవత్సరం కోట్లాదిమంది భక్తులు వస్తారని రద్దీని తట్టుకోవడం కోసం బైపాస్ రోడ్లను నిర్మించారని రోడ్ సైడ్ ఓపెన్ మోర్లు నిర్మించారని వాహన దార్లు దాంట్లో పడుతున్నారని డివైడర్ లపైకి వాహనాలు ఎక్కుతున్నాయని ఆర్ అండ్ బి అధికారులు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గతంలో డివైడర్ లకు గుద్దుకొని చనిపోయారని దీనిపై అధికారుల దృష్టికి గతంలోనే తీసుకు పోయినా అధికారులేవరు చర్యలు తీసుకోలేదని రాబోయే శివరాత్రి లోపు బ్రిడ్జి నిర్మాణం చేసి భక్తులకు ఇబ్బంది కలుగ కుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడం ఐనది రోడ్లు డివైడర్లు మోర్లు నాణ్యత లేకుండా చేస్తున్న కాంట్రాక్టర్లపైన చర్యలు తీసుకొని వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రమాదకర డ్రైనేజీల వద్ద పిల్లర్లు నిర్మించాలని సీపీఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వేములవాడ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి కోరేపు శ్రీనుకోరేపు క్రాంతి కుమ్మరి చిన కొమురయ్య తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## గోమాత పూజ

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**



శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డలో శుక్రవారం రోజున ఉదయం గోపూజ కార్యక్రమం జరిగినది. గోపూజకు సహకరించిన భక్తులు. కేసరి దేవేంద్ర చారి ధర్మపత్ని కరుణ దంపతులు, గడ్డి కొప్పుల మధుసూదన్ రెడ్డి ధర్మపత్ని సునీత దంపతులు, ప్రతి శుక్రవారం ఒక డజను అరటి పండ్లు నాగం శ్రీనివాసరావు ధర్మపత్ని రమణ దంపతులు ఎన్ఎస్ఆర్ ఫ్రూట్స్ హుజూర్ నగర్ వాస్తవ్యులు సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు. గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, మధుసూదనా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని పూర్ణ, పిల్లల మర్రి వెంకటరమణ, మాదుగుల కనకయ్య, ఉమా మల్లిక, పద్మ. రజిని, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యక్తిత్వ వికాస సంస్థ వారిచే విద్యార్థులు యువతకు శిక్షణ కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**




జనవరి 20 మరియు 21 నాడు రెండు రోజులు కళాభారతి కామారెడ్డి నందు లయన్స్ క్లబ్ వివేకానంద కామారెడ్డి వారి ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యక్తిత్వ వికాస సంస్థ వారిచే విద్యార్థులు యువతకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చిలివేరి మారుతి ,కార్యదర్శి లయన్ దొంతుల హరికృష్ణ, క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్, ప్రోగ్రాం చైర్మన్ మరియు కో చైర్మన్ లయన్ ఉప్పల హరిధర్ మరియు లయన్ కైలాస్ భూపేష్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. జనవరి 20 సోమవారం నాడు ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు, అలాగే జనవరి 21 మంగళవారం నాడు ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు డిగ్రీ మరియు పీజీ విద్యార్థులతో పాటు ఉద్యోగులు, వ్యాపారస్తులు, తల్లిదండ్రులు యువతకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని రాష్ట్రంలోని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుల బృందం ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తారని ఈ ఉచిత అవకాశాన్ని విద్యార్థులు యువత తప్పక వినియోగించుకుని నవ సమాజ నిర్మాణానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## మహిళా సంక్షేమం కొరకు బీసీ సాధికారిత సంఘం కృషి చేస్తుంది: కొండా దేవయ్య

### ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షులు పోలసా నరేందర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**



తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన తమ వంతు కృషి చేస్తామని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మహిళా జనాభా ప్రాతిపదికపై మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిధులను కేటాయించాలని కొండ దేవయ్య వేములవాడ బీసీ సాధికారిత సంఘ కార్యాలయంలో మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం రిసోర్స్ పర్సన్స్ గా పనిచేస్తున్న మహిళల ద్వార వారి సహకారంతో రాష్ట్రం లోని మహిళలను చైతన్య పరుస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చేపట్టుచున్న సంక్షేమ పథకాలను వినియోగించుకునే లాగ అవగాహన కల్పించుటకు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన గ్రామ మండల జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తామని కొండ దేవయ్య అన్నారు మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు ఏమాత్రం సరిపోవడం లేదని మహిళా జనాభా ప్రాతిపదికపై రానున్న 2025-2026 ఆర్థిక సం లో ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రభుత్వాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ కోరారు.

## ఎన్నికల మేనిఫెస్టోకు విరుద్ధంగా ఆర్ఎంపీలపై దాడులు అర్థ రహితం



### బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
### జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన చల్మెడ



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని డిఎంహెచ్వో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలపై ఎందుకు అధికారులచే పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ప్రశ్నించారు డిఎంహెచ్ఓ ను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అవగాహన లేకుండా జిల్లా వైద్యాధికారి ప్రవర్తిస్తున్నారని విధులు నిర్వర్తించాలని లేకుంటే రాజీనామా చేయాలని లేదా లీవ్ లో వెళ్ళి పోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆర్ఎంపీల విషయం ఉందని దానిని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మర్చి పోవద్దన్నారు. బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తే చట్ట ప్రకారంగా వెళ్తామని అన్నారు ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్ నాయకులు రాఘవరెడ్డి రామతీర్థపు రాజు కౌన్సిలర్లు గోలి మహేష్ సిరిగిరి చందు కొండ కనకయ్య నరాల శేఖర్ నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్ కమలాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి ప్రేమ్ చారి సుంకపాక రాజు సంధ్యారాణి సందీప్ రాకేష్ సాయి ఉమర్ రఫీక్ అసద్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య నాయకులు డప్పుల అశోక్ ప్రభాకర్ రావు, మంతెన సంతోష్ ప్యాక్స్ ఛైర్మెన్ రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలోని మధ్య మానేరు జలాశయం బ్యాక్ వాటర్‌లో తెప్పల పోటీలు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం లోని మధ్య మానేరు జలాశయం బ్యాక్ వాటర్ లో తెప్పల పోటీలు నిర్వహించారుపోటీలో ముంపు నిర్వాహక గ్రామాల మత్స్యకారులతోపాటు పరిసర గ్రామాల మత్స్యకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు పోటీలను తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రుద్రవరం ముదిరాజ్ మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో మూడేళ్లుగా సంక్రాంతి పండుగ సందర్భంగా తెప్పల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు విజేతలుగా నిర్వహించిన వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి బహుమతులు అందించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు చొరవతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నుండి గట్టెక్కింది

### నవతరం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం

**బాపట్ల నీలగిరి వార్త జనవరి 17 :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ గండం నుంచి బయట పడిందని నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం అన్నారు. అంతేగాక చంద్రబాబు విజ్ఞప్తితో విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధమైందని తెలిపారు. స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్రభుత్వం రూ. 11,440 కోట్ల రివైవల్ ప్యాకేజిను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నష్టాలను అధిగమించి ప్లాంట్ పూర్తి స్థాయి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్.కె.కరీం ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఓల్డ్ అర్బన్ కాలనిలో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనిలో కమ్యూనిటీ హాల్‌ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు 10 వ వార్డు కౌన్సిలర్ సిరిపురం రామచంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు వైస్ చైర్మన్ బింగి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు కౌన్సిలర్లు నిమ్మ శెట్టి రాజు మహేష్ మారం కుమార్ శ్రీనివాస్ కార్యకర్తలు ప్రజలు అర్బన్ కాలనీ వాసులు ప్రజలు పాల్గొన్నారు.

## చెల్మెడ వ్యాఖ్యలను ఖండించిన ఆర్ఎంపి డాక్టర్లు

### ఈ ప్రాంతం పైన అవగాహన లేకుండా అర్థరహితంగా మాట్లాడుతున్న చెల్మెడ



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్నటి రోజున ఆర్ఎంపీ క్లినికుల పైన రైడింగ్ చేసిన అధికారులు చేల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ దీన్ని వక్రీకరిస్తూ ఆర్ఎంపీల పైన కావాలని ఆది శ్రీనివాస్ రైడింగ్ చేపిస్తున్నాడని తప్పుగా మాట్లాడడం జరిగింది. దీన్ని తీవ్రంగా వేములవాడ ఆర్ఎంపీలు అందరం దీనిని పూర్తిగా ఖండిస్తున్నామ అన్నారు. చెల్మెడ లక్ష్మీనరసింహారావువి పూర్తిగా అవగాహన లేని అర్థనైతమైన మాటలు అని మేము తెలియ జేస్తున్నాము అని వారన్నారు. ఆర్ఎంపి పిఎంపీలమైన మాకు ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ అన్ని విధాలుగా మాకు సహకరిస్తున్నారు కావాలని వారి స్వార్థ రాజకీయం కోసం అవగాహన లేకుండా చెల్మెడ మాట్లాడారని పూర్తిగా తప్పు పడుతున్నాము. గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఏమి చేయలేదు గత కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ట్రైనింగ్ ఇప్పించింది. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే మాకు చేదోడు వాదోడిగా ఉంటుంది అని తెలియ జేస్తున్నాము అని వారన్నారు .బెజ్జంకి రవీందర్ వెంకన్న సోయినేని కరుణాకర్. వాసాల రాజేందర్. బాలయ్య నరేందర్ శంకర్ నరసయ్య దాసు వెంకన్న. సుధాకర్ అంజయ్య సుమారు 50 మంది ఆర్ఎంపి పిఎంపి లు పాల్గొన్నారు.

## యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



**దేవరకొండ నీలగిరి వార్త**
తెలంగాణ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన చింతల రవీంద్రనాథ్ యాదవ్ ను తెలంగాణ అఖిలభారత యాదవ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్, కొండ్ర మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూములను పరిశీలిస్తున్న కోదాడఆర్డీవో సూర్యనారాయణ





**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల: మండలపరిధిలోని కలకోవగ్రామంలో రైతు భరోసాపథకంలోభాగంగాసాగుకు యోగ్యం కాని భూముల సర్వే.ఈరోజు కొక్కిరేణి, తాడ్వాయి, కలకోవ,రేపాల,రెవిన్యూగ్రామాల పరిధిలోసర్వే టీంలు సర్వేచేస్తూ ఉన్నాయి. ఈ సర్వే కార్యక్రమాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, వెంకట్రాంపురం,గ్రామంలోని ఇటుక బట్టీలనుపరిశీలించారు. అలాగే తాడ్వాయి గ్రామంలో సర్వేను కోదాడసహాయ వ్యవసాయసంచాలకులు డి ఎల్లయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,మండల వ్యవసాయఅధికారి బి.రాజు, వ్యవసాయవిస్తరణఅధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు,రైతులు గ్రామపంచాయతీసిబ్బందితదితరులుపాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావుకి 29వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదంచేయండి



**డాక్టర్ వేమూరి సత్యనారాయణ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల: మండలపరిధిలోని నరసింహాపురం గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఆ మహానుభావుడి 29వ వర్ధంతి సందర్భంగా అన్నగారి విగ్రహానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించే కార్యక్రమంఉన్నదికావున, నందమూరి తారక రామారావు గారి అభిమానులు తెలుగుదేశం పార్టీ సాను భూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పండ్లు పంపిణీ చేసి ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరుగుతుందని, సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఓ ప్రకటనలో కోరారు.

## ప్రజలపక్షాన నిలిచిన పత్రిక నీలగిరివార్త దినపత్రిక

**నీలగిరివార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్**



**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల:ప్రజాసమస్యలను వెలికి తీయడంలో నీలగిరివార్త పాత్ర ప్రత్యేకమైనదని నిరంతరం ప్రజల పక్షాన నీలగిరివార్త నిలుస్తుందని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కలకోవ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నీలగిరివార్త దినపత్రిక2025 నూతనసంవత్సరం క్యాలెం డర్ను ఆ పత్రిక మండల రిపోర్టర్ పాతకోట్ల నాగరాజు తో కలిసివారు శుక్రవారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగావారుమాట్లాడుతూ, నీలగిరివార్తపత్రిక ప్రజా సమస్యలను, వెలుగులోకి తీసుకొచ్చి సమస్యలను పరిష్కారానికి కృషిచేసి ప్రజల మన్ననులు పొందడంలో ముందు వరుసలో ఉందన్నారు,కార్మిక,కర్షక, శ్రామిక,రైతుల,పేదలబడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి నీలగిరి వార్తపత్రిక నిరంతరం కృషి చేయాలనిఆకాంక్షించారు,పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రజలకు, ప్రభుత్వాలకు,మధ్యవారధిగా పత్రికలు వ్యవహరిస్తున్నాయని, అన్నారు, ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ ఉండాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్సై మహేశ్ సూచించారు. భిక్కనూరు, రాజంపేట మండలాల్లో చైన్ స్నాచింగ్ ఘటనల నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో పోలీసులు నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి నంబర్ ప్లేట్ బిగింపజేసి పంపించారు. అలాగే ప్రతి వాహనదారుడు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

**సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్కా జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేయాలి**

**టిఎస్ జెఎ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి దీక్షకు మద్దతు ఇచ్చి మాట్లాడిన పలువురు సీనియర్ పాత్రికేయులు**






**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఉద్యమాలను విడతలవారిగా కొనసాగిస్తామని పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు భవనం ఏర్పాటు ప్రక్రియ వెంటనే చేపట్టాలని, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు లు తెలిపారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి మద్దతును ఇచ్చి సంఘీభావం ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించిన సంగతి పాలకులు మరచిపోవద్దని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టు లను విస్మరించి పాలకులు మాత్రం లబ్ది పొందుతున్నారని అన్నారు. జర్నలిస్టు లకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని తెలిపారు. జర్నలిస్టు భవనాలు లేకపోవడం వలన ప్రస్తుతం జర్నలిస్టులు రోడ్ల మీద గడిపే దయనీయమైన పరిస్థితి దాపురించిందని అన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు. తమ పిలుపును అందుకుని యూనియన్ లకు అతీతంగా వచ్చి శాంతి దీక్షకు మద్దతు ఇచ్చిన జర్నలిస్టులు అందరికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్త, బంటు కృష్ణ, బూపతి రాములు, వేణుమాధవ్,పి. సైదిరెడ్డి, తొలిదశ ఉద్యమకారులు బొమ్మిడి లక్ష్మినారాయణ,బచ్చు పురుషోత్తం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కొండా శ్రీనివాస్, మల్లికార్జున్, పల్లె మణిబాబు, కొండ్లె క్రిష్ణయ్య, జలగం మల్లేష్, గట్టు అశోక్, క్యూ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, దేవరగట్ల సతీష్, మామిడి శ్రవణ్, జహీర్, వాసా చంద్రశేఖర్, సోమా సుమన్, పాషా, పడిసిరి వెంకట్, వల్దాస్ శంకర్, అహ్మద్ లతో పాటు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహ్మద్ గౌసుద్దిన్, దుర్గం బాలు, చిరంజీవి, వెంకట్, సాయి కృష్ణ , మధుసూధన్ , శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టర్





**దేవరకొండ నీలగిరి వార్త**

పేద ప్రజల వైద్యం అందించడంలో డాక్టర్లు నిర్లక్ష్యం వహించవద్దని ఆసుపత్రిలో మెరుగైన వైద్యం వైద్యంతో కూడిన సేవలు అందించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .శుక్రవారం దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యుల హాజరు తోపాటు ఆసుపత్రిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఇన్ పేషెంట్స్ డయాలసిస్ వార్డు క్యాజువాలిటీ జనరల్ వార్డ్ ఎన్ఐసియులను ఆమె తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరిడెంట్ మంక్త నాయక్ ఆసుపత్రిలో బోరు సమస్య ఉందని కలెక్టర్ వివరిం చడంతో వెంటనే మునిసిపల్ అధికారుల ద్వారా సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, తాసిల్దార్ సంతోష్ కిరణ్ ,ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవర కొండ పట్టణంలో ఏడవ వార్డులో జరుగుతున్న నూతన రేషన్ కార్డుల సర్వే పై వివరాలను తెలుసుకోవడం కోసం సర్వే చేస్తున్న గృహాలకు వెళ్లి సర్వే తీరును పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి వివరాలను సమగ్రంగా పొందుపరచాలని వేగవంతంగా సర్వేని పూర్తి చేయాలని ఆమె తెలిపారు అర్హులను గుర్తించాలని వివరాలు చెప్పేటప్పుడు తప్పుడు సమాచారం ఇవ్వవద్దని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మేనేజర్ వార్డ్ ఆఫీసర్స్ పద్మ ప్రసాద్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ ఎన్రోల్మెంట్ ఆఫీసర్ శక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**- 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు**

**- దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం**

**- ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో, జనవరి17**

నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ బల్లేపల్లి జయ నగర్ కాలనీలో ఎల్.ఆర్.ఎస్. నిధులు 2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం, ఖమ్మం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్సి కాలని చర్చి వరకు జయనగర్ కాలనిలో రోడ్డు పురోగతి పనులు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 25 లక్షలతో 3 వ డివిజన్ నందు సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హౌఅభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో దివంగత కార్పొరేటర్ జగన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన డివిజన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

గతంలో ఖానాపురం, బల్లెపల్లి, బాలాపేట్ నుంచి ఖమ్మం పట్టణంలో వచ్చిన వరద నివారణకు 200 కోట్లతో సర్ ప్లస్ నీరు ధంసలాపురం మీదుగా మళ్ళీ మున్నేరు వెళ్ళే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ఖమ్మం ఖిల్లా, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు ప్రణాళికలు చేపట్టామని, ఈ రోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు 3 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే ద్వారా సందర్శకులు వెళ్లేందుకు, పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు 30 కోట్లతో పనులు చేపట్టామని అన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26 నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు. మొదటి దశలో అత్యంత పేదలకు ప్రభుత్వ సహాయం అందుతుందని, తరువాత దశలవారీగా అర్హులందరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సదాశివ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో కొద్ది సేపు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే లపై చర్చించారు. 100 శాతం సర్వే చేయాలని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 955 లోని 19 గుంటల ఐదుగురు రైతులకు సంబంధించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల మధ్యలో ఉన్న భూమి గతంలో గాని ప్రస్తుతం గాని సాగుకు యోగ్యంగా లేని భూమికి గతంలో రైతు భరోసా మంజూరు చేశారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయానికి యోగ్యంగా లేదని అధికారులు ధ్రువపరిచారు. ప్రజాపాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబం యొక్క వివరాలను సర్వే చేసిన తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వే పక్కాగా నిర్వహించాలని, అర్హత కలిగిన కుటుంబాలకు లబ్ధి కలిగేలా సర్వే చేపట్టాలని తెలిపారు.

అనంతరం సదాశివ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రిలో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఔషధాలు ర్యాక్ లో ఏర్పాటుచేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని అడిగారు. ఆసుపత్రిలోని వాక్సినేషన్, స్టోర్ రూం, లేబర్ రూం, వార్డ్స్, లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీఓ సంతోష్, మెడికల్ ఆఫీసర్ ఆస్మా అఫ్షీమ్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందే విధంగా సర్వే నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.వి**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

సాగుకు యోగ్యమైన భూములను గుర్తించాలని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందే విధంగా సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండలం శెట్పల్లి సంగారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలం ధర్మారెడ్డి, ఎల్లారెడ్డి మండలం లక్మీపూర్ గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి ప్రభాకర్, సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాలు' ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్

**బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**

వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీహౌ10 వ వార్డులో నిర్మించిన 'కమ్యూనిటీ హాలు' ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ సిరిగిరి చందు కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ మారం కుమార్ గోలి మహేష్ దేవయ్య భాస్కర్ దేవరాజు గుడిసె దేవరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో శివదీక్షలు ప్రారంభం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మండల శివదీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా పలువురు శివదీక్షలు స్వీకరించారు మహా శివరాత్రి రోజున లింగోద్భవ కాలంలో శివదీక్షల విరమణ ఉంటుందని అర్చకులు పేర్కొన్నారు. దాదాపు 30 సంవత్సరాల నుండి శివదీక్షలు చేపట్టడం జరుగు తుందని గురుస్వాములు అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వాసాల మర్రి గోపి తమ్మల భీమన్న నందగిరి శంకరయ్య బాలద్రి నందగిరి భాను డాక్టర్ రాపెల్లి శ్రీధర్ శివ స్వాములు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ పట్టణానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ కలకుంట్ల రవీందర్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మార్కెడెయనగర్ కూ చెందిన రిటైర్డ్ టీచర్ అలవాల విఠల్ భార్య లక్ష్మి ఇటవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను అలాగే సాయి నగర్ లోని కొట్టె సుధాకర్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు పరామర్శించారు వారి వెంట సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ కౌన్సిలర్ లు గోలి మహేష్ నిమ్మశెట్టి విజయ్ నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్ వాసల శ్రీనివాస్ ప్రేమ్ చారి లు ఉన్నారు.

## తుమ్మల నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలిపిన ఖమ్మం మార్కెట్ నూతన పాలక మండలి



ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 17

ఈనెల 15వ తారీఖున సాయంత్రం ఏడు గంటలకు ఖమ్మం పత్తి మార్కెట్లో జరిగినటువంటి అగ్ని ప్రమాదం సంఘటన జరిగినటువంటి ప్రదేశాన్ని సందర్శించి షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఒక ఫైర్ ఇంజన్ అవసరం ఉందని ఆదేశాలు జారీ చేయడం జరిగింది మంత్రిగారి ఆదేశానుసారం 16వ తేదీన ఉదయం 10 గంటలకు అగ్నిమాపక శాఖ వారిని ఆదేశించగా రాత్రి 8 గంటలకు ఫైర్ ఇంజన్ ఖమ్మం మార్కెట్ కి రావడం జరిగింది ఖమ్మం మార్కెట్ అభివృద్ధి కొరకు 155 కోట్లు మంజూరు చేసినందుకు గాను గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారికి ఖమ్మం మార్కెట్ నూతన పాలక మండలి చైర్మన్ యరగ్గర్ల హనుమంతరావు గారు వైస్ నాకు చైర్మన్ తల్లాడ రమేష్ గారు మరియు పాలక మండలి డైరెక్టర్లు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు ఇండ్ల వద్ద సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన వారి అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సర్వే అధికారులు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయలు జయంతి



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 17

ఖమ్మం జిల్లా మున్నూరుకాపు ఆడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో పాత కలెక్టర్ ఆఫీస్ ముందు శ్రీకృష్ణ దేవరాయలు గారి జయంతి మహోత్సవాన్ని పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళు ్ళ అర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకులు ఆర్.జె.సి కృష్ణ,మాట్లాడుతూ పాత కలెక్టర్ ఆఫీసు దగ్గర ట్రాఫిక్ ఇబ్బందిగా ఉండటం వలన ప్రజలకి అందుబాటులో లేదని అదేవిధంగా శ్రీకృష్ణదేవరాయులు విగ్రహం కూడా చిన్నదా ఉందని అందువలన ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఖమ్మంలోని లకారం ట్యాంకు బండపై పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు లిచేసినారు. ఈ పెద్ద విగ్రహంపై మున్నూరు కాపు సంఘం మిగతా నాయకులు అందరితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో మాట్లాడుతానని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు కొత్త సీతారాములు ,నాసరయ్య, రాపర్తి రాజా,మాటేటి రవి , నరాల నరేష్, మోహన్ నాయుడు,జీ.వీ.వీ.ఎల్, తదితరులు పాల్గొన్నారు.



## వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను సందర్శించిన మంత్రి

ఖమ్మం నీలగిరి వార్తబ్యూరో, జనవరి 17

వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగు మట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళికను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు.

ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని, జిల్లా కలెక్టర్, డి.ఎఫ్.ఓ మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళ్తున్నారని, కష్టపడి, మనస్సు పెట్టే



అధికారులు ఉన్నప్పుడూ, వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు, గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు.

ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రతి రోజు ప్రస్తుతం వేయి మంది వరకూ సందర్శకులు వస్తున్నారని, పిల్లలకు అడ్వెంచర్ గేమ్స్ మరిన్ని మౌళిక వసతులు కల్పిస్తే భవిష్యత్తులో రోజుకు



2 వేల నుంచి 3 వేల మంది, వారాంతాలలో 6 వేల వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, దీనికి వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని సందేశం ఉగాది, సంక్రాంతి, బతుకమ్మ వంటి పండుగల ద్వారా మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేయాలి

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్

హనుమకొండ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో షెడ్యూల్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా పరిధిలోని మండలాలు, షెడ్యూల్ కులాల జనాభా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, దళిత బంధు, ఎస్సీ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ హాస్టల్స్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు అందించే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తదితర అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆయా పథకాల అమలు తీరుతెన్నుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. సబ్సిడీ రుణాలు సకాలంలో అందకపోవడం వలన షెడ్యూల్ కులాల లబ్ధిదారుల సిబిల్ స్కోర్ తగ్గిపోవడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు సబ్సిడీ రుణాలు సకాలంలో అందే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని ఎంతమంది రైతులు జిల్లాలో సద్వినియోగం చేసుకుంటున్నారనే వివరాల జాబితాను తమకు సమర్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు భూ, ఎస్సీ ఎస్టీ కేసుల, తదితర ఫిర్యాదులను జాతీయ ఎస్సీ కమిషన్ స్వీకరిస్తుందన్నారు. న్యాయపరమైన విశేష అధికారాలు జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా సేవలందించే జాతీయ ఎస్సీ కమిషన్‌లో తెలంగాణ నుంచి వడ్డేపల్లి రామచందర్ నియమితులు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల రీసెర్చ్ అధికారి వరప్రసాద్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఏసీపీలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించాల్సిన పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనేది వివిధ శాఖల అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాలకు ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకు జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. సంక్షేమ పథకాలు, కేంద్రం నుండి వచ్చే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, తదితర అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలో బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ ల్యాండ్ వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నా, సాదా బైనామా ద్వారా వేరే వ్యక్తులు చేయించుకున్నా అది చట్టబద్ధత కాదన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులే అసలైన హక్కుదారులు అని అన్నారు. ఇదే విషయాన్ని పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ఐకేపీ సీసీ ఆధ్వర్యంలో సమావేశం

ముదిగొండ నీలగిరి వార్త జనవరి 17

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల పై ముదిగొండ మండల తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఎం ఆదేశాల మేరకు ఐకేపీ సీసీ అంబాల హరికృష్ణ ఆధ్వర్యంలో పొదుపు (డ్వాక్రా) సంఘాల మహిళలతో గ్రామ ప్రజలతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా ఐకేపీ సీసీ ఆంబాల హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయలోపం, ప్రచారలోపం ఉండకూడదని చెప్పారు. ఈ పథకాలు ప్రజలకు చాలా మేలు చేస్తాయని నిర్వాసితులకు సంబంధించి పథకాల వర్తింపుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గొప్ప పథకమని ఆ పథకం అందని వారు నిరాశ చెందకుండా వారిని ఉపాధి హామీ పనులకు



వెళ్లి మ రోసారి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించారు. వారి వెంట గ్రామ పంచాయితీ సెక్రటరీ దేగల సురేష్, విఓఏ కొట్టె సుభాషిని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి కుంచాల ఉమ, కోశాధికారి కన్నోజు అమరావతి ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప రాణి, డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

### డ్రగ్స్ రహిత తెలంగాణ ప్రచార కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల రాష్ట్ర ప్రజలను జాగ్రత్తం చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర పౌర సమాచార రెవెన్యూ శాఖ మంత్రి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్ పాల్గొన్నారు.

## పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (జనవరి 17):

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం చివరి కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు , ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హజరై, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీ లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరతగతిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, పెద్ద అంబర్ పెట్ మున్సిపల్ కౌన్సిలర్లు,కో అప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 75 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆజం జాయ్ మిల్ కార్మిక భవన స్థలం రక్షించాలి

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రకు వినతి పత్రం.

### బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులువడ్డేపల్లి రామచందర్ వరంగల్ జిల్లా కు విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారితో సుమారు 75 సంవత్సరాల చరిత్ర కలిగిన అజం జహి మిల్లు కార్మిక సంఘ భవనము కబ్జా గురి అయిన విషయం వారికి తెలియజేసి దానిపై కార్మికులకు తగిన న్యాయం చేయవలసిందిగా వినతిపత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తక్కెలపల్లి రాజేశ్వరరావు , మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు , బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మార్టిన్ లూథర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకమ్ హరి శంకర్ బిజెపి సీనియర్ నాయకులు గడల కుమార్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, కందిమల్ల మహేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్

### ప్రధాన పైప్ లైన్ లీకేజీకి కొనసాగుతున్న మరమత్తు పనులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ దేశాయిపేట ఫిల్టర్ బెడ్ కు నీరు చేరే ప్రధాన పైపులైన్ కు పెరుకవాడ ప్రాంతంలోని పూల రంగయ్య కిరాణ దుకాణం వద్ద ఏర్పడ్డ లీకేజీకి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు, రేపు (శని, ఆదివారాల్లో) రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదని బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కారణంగా కేఎంసి వాటర్ ట్యాంక్ కంటి (ఐ –హాస్పిటల్) దవాఖాన వాటర్ ట్యాంక్, రంగంపేట, మట్టెవాడ, కొత్తవాడ, రామన్నపేట, పోతన నగర్, హంటర్ రోడ్డు ప్రాంతంలోని సంతోషిమాత కాలనీ, గాయత్రి నగర్, శాయంపేటలోని కొంత ఏరియాలో రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల మరణించిన దుర్గేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ నీలారపు రంజిత్ తండ్రిగారైన నీలారపు లక్ష్మీనారాయణ పర్వదించారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు.

## ఆర్టిఏ కార్యాలయం ఎదురుగా వాహన తనిఖీలు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచల పట్టణంలోని కూనవరం రోడ్డు ఆర్టిఏ కార్యాలయం ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన మల్లె శివ మరియు శీలం మోహన్ కృష్ణ లు గుంటూరుకు భద్రాచలం మీదుగా సీలేరు నుండి ఎండు గంజాయి బజాజ్ పల్సర్ బైక్ మీద 1.150 కేజీలను తరలిస్తున్నారని సమాచారం మేరకు అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరి వద్ద ఒక సెల్ ఫోన్, పల్సర్ బైక్, ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, వెంకట్,విజయ్, హనుమంతరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల సుబ్బం పేటలో 1991-1997 మధ్య కాలంలో చదివినటువంటి పూర్వ విద్యార్థులు కలిసి ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఆనాటి కాలంలో విద్యను బోధించినటువంటి గురువులను స్మరించుకోవడం, ప్రాథమిక స్థాయిలో బోధన చేసిన గురువులు డీ.వీ. సుబ్బారావు %వాూ ౯స,ౢా%. మురళి మనోహర్ ని పూర్వ విద్యార్థి కాక రాంబాబు (టీచర్) అధ్యక్షతన కుటుంబ సభ్యులతో ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి ఉపాధ్యాయులుగా ఉన్న వీరి విద్య బోధనలో క్రమశిక్షణతో, నిబద్ధతతో చదివి ఈరోజున జీవితంలో ప్రయోజకులుగా వివిధ రంగాలలో ఉద్యోగులుగా ఉపాధ్యాయులుగా, వివిధ రంగాల్లో ఉద్యోగులుగా ఎదిగామని మాట్లాడడం జరిగింది. అలాగే తమ ఊరిలో ఉన్న పాఠశాలకు మా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి మరియు సీనియర్ ఉపాధ్యాయులు, మీకోసం మేమున్నా%శీ% అధ్యక్షులు , లయన్ నీలి ప్రకాష్ , గ్రామ పెద్దలు, మరియు పూర్వ విద్యార్థులు పి. శ్రీను ఆంజనేయులు , సత్యనారాయణ ,. రాంబాబు . శ్రీను , ప్రభాకర్ , సంసోన్ ,వెంకటరమణ , బుల్లెమ్మ %ంతీ౹ూంంట్, సరోజినీ, సదాలు, అమ్మాజీ విజయలక్ష్మి, నాగమణి గ్రామ యువత పాల్గొన్నారు.

## యువజనోద్యమాలతోనే సమాజ మార్పు

**నిర్వీర్యమవుతున్న యువశక్తి : బాగం**

**ఏఐవైఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 17

యువజనోద్యమాలతోనే సమాజంలో మార్పు వస్తుందని దేశ చరిత్రలో అఖిల భారత యువజన సమాఖ్య చేసిన ఉద్యమాలు అజరామరమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువశక్తిని సద్వినియోగం చేసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని తద్వారా యువశక్తి నిర్వీర్యం అవుతుందని ఆయన అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రూపొందించిన 2025 క్యాలెండర్ను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో కలిసి శుక్రవారం గిరిప్రసాద్ భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా హేమంతరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐవైఎఫ్ నిర్వహించిన పాత్ర చిరస్మరణీయమని స్వాతంత్ర్య అనంతరం యువజన హక్కుల కోసం, ఉపాధి కల్పన కోసం చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించిందన్నారు. మతోన్మాదం పెచ్చరిల్లుతున్న వేళ సమాజాన్ని పెను ప్రమాదం నుంచి కాపాడాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని యువశక్తిని వినియోగించుకోలేని ఏ దేశం ముందుకు సాగలేదని ఈ చారిత్రక సత్యాన్ని భారతదేశ పాలకులు మరిచిపోవడం -శోచనీయమన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలని యువజనులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి గౌసా పాషా, నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు మద్దోజు శ్రావణ్ కుమార్, మునిగ కోటేశ్వరరావు, ఉసికల రవి, జి. ఉపేందర్, మామిళ్ల శ్రీనాథెడ్డి, మల్లెబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో జాతీయ రోడ్డు మాసోత్సవాలు, బైక్ ర్యాలీ




**వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని పిలుపునిచ్చిన ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

శుక్రవారం ఉదయం 11 గంటల సమయం నందు ఎస్పీ ఆదేశానుసారం భద్రాచలం ఏ ఎస్ పి సూచనల మేరకు భద్రాచలం ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య,సి ఐ వై.సంజివరావు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం బ్రిడ్జి సెంటర్ వద్ద నుండి బైక్ ర్యాలీని చేయడం జరిగింది

ఇట్టి ర్యాలీ భద్రాచలం బ్రిడ్జి వద్ద నుండి చర్ల రోడ్డు హెూండా షోరూం వరకు వెళ్లి అక్కడ నుండి మరల కూనవరం రోడ్డు సీఆర్పిఎఫ్ క్యాంపు చేరుకొని మరల అంబేద్కర్ సెంటర్ మీదుగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు వచ్చి ర్యాలీ ముగిసిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించిన సంఘం వెంకట పుల్లయ్య మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ .ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎంవిఐ వెంకట పుల్లయ్య మరియు భద్రాచలం పట్టణ ఎస్ ఐ మధుప్రసాద్, భద్రాచలం టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి మరియు ఫైర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ట్రాఫిక్ సిబ్బంది,టౌన్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది,ఫారెస్ట్ సిబ్బంది మరియు ఆర్ టి సి డి ఎం మరియు సిబ్బంది పట్టణ యువత పాల్గొన్నారు.ఇట్టి ర్యాలీ కార్యక్రమంలో సుమారు 100 బైకులు ర్యాలీలో పాల్గొన్నాయి.

## కేన్సర్ నిర్ధారణ కొరకు ఉచిత వైద్య శిబిరాలు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో నేటి వరకు ఉచితంగా 903 మందికి కంటి ఆపరరేషన్లు ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సారథ్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంకు ఎ. శ్రీరాములు, జనరల్ సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్రశాఖ ముఖ్య అతిధిగా పాల్గొని కళ్ళజోళ్ళ పంపిణీ చేసి ఈ కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల పేద గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలంలో కేన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేక వైద్యశిబిరాలు ఐఆర్ సిఎస్ భద్రాచలం ఆధ్వర్యంలో చేపడతామని, అదే విధంగా ఐఆర్ఎస్ఎస్ రక్తనిధి కేంద్రానికి కావలసిన ఆధునిక పరికరాలు అందజేయుటకు చర్యలు చేపడతామని శ్రీరాములు తెలిపినారు.ఈ కార్యక్రమంలో యస్. వెంకట పుల్లయ్య, మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ భద్రాచలం మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా డా. ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమమును నిర్వహించినారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, నేటి వరకు 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందిని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపినారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, రొటేరియన్ కె. అబ్రహం, జి. సుధాకర్రావు, డా.ఆర్.నారాయణ, గోళ్ళ భూపతిరావు, లయన్ పి. సీతారామిరెడ్డి, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## పర్యాటకులు సందర్శించడానికి ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలంలోని ఐ టి డి ఏ ప్రాంగణంలో ఉన్నటువంటి గిరిజన మ్యూజియం మిగిలిన పనులు సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి త్వరలో ప్రారంభించే విధంగా కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శుక్రవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను ఆయన సందర్శించి జరుగుతున్న పనులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పిల్లలు ఆడుకునే విధంగా క్రీడా పరికరాలు మరియు మ్యూజియంలో అమర్చిన సోలార్ విద్యుత్ లైట్ల ఏర్పాట్లు చాలా వరకు పూర్తి చేయడం జరిగిందని, అలాగే పర్యాటకులు బోటింగ్ చేయడం కోసం ఏర్పాటు చేసిన కుంటను పూర్తిగా శుభ్రం చేయించాలని, స్టాల్స్ ఏర్పాట్లు మరియు గిరిజన వంటకాలు తయారు చేసే ప్రదేశాలు, చుట్టుపక్కల ఉన్న చెత్తను తొలగించాలని గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్కు ఆదేశించారు. మ్యూజియం చూడడానికి వచ్చే పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉన్నందున అందరూ ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు సమకూరే విధంగా చూడాలని అన్నారు. ప్రస్తుతం మ్యూజియం నకు సుందరీకరణ పనులు జరుగుతున్నందున మ్యూజియం సిబ్బంది క్రీడాస్థలం లోని పరికరాలు మరియు సోలార్ విద్యుత్ లైట్లు, లాంతర్లు ఇతర వస్తువులపై ప్రత్యేకంగా నిఘ పెట్టి ఉంచాలని, ఏ వస్తువు దొంగిలించబడ్డ సంబంధిత కాపలాకాసే మ్యూజియం సిబ్బంది బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎఫ్ డి ఓ ఉదయ్ కుమార్, ఏ సి ఎం వో రమణయ్య, డి ఈ హరీష్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, ఏ డి ఎం హెచ్ ఓ చైతన్య, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతల దర్శించుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ములుగు నీలగిరి వార్త.

ఆసియ ఖండంలోనే అతిపెద్ద జన, వన జాతరైన మేడారం శ్రీ సమ్మక్క సారాలమ్మ సన్నిధిలో శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, సతీమణి నాయిని నీలిమ రెడ్డి ,అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు అమ్మ వార్లకు మొక్కులు చెల్లించారు. ఆలయ సాంప్రదాయ పద్ధతుల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకి పండితులు స్వాగతం పలికారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు.

## ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

దుమ్ముగూడెం మండల పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబీకులు.శ్రీ కారం చెంచయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయి, అభాగ్యులగా మారిన తరుణంలో....స్థానిక భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ క్లబ్ వారి సహకారంతో స్థానిక మండల నాయకుల సమన్వయంతో భాదితులకు అవసరపడే నిత్యవసర ఇంటి సామగ్రి మరియు ఆర్థికంగా కొంత నగదును ఏర్పాటుచేస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ప్రజాసేవకుడు. నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావుఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమాల తనకి చేసిన న్యాయమూర్తి భానుమతి



నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

కొత్తగూడెంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ ఇచ్చిన ఆదేశాల మేరకు కొత్తగూడెం జిల్లాలోని అనాధాశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలను శుక్రవారం న్యాయ సేవాధికా సిర సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల మరియు వృద్ధాశ్రమం, శ్రీ జ్యోతి అనాధ వృద్ధాశ్రమం, శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జి.భానుమతి ఆశ్రమ నిర్వాహకులతో సమావేశమై, అక్కడ అందిస్తున్న కనీస సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఆమె ఆశ్రమాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందించే సేవలను మెరుగుపరచాలని సూచించారు. అదనంగా, న్యాయ సంబంధమైన సమస్యలు ఎదుర్కొంటున్నవారు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకు దరఖాస్తు చేసుకోవడం ద్వారా ఉచిత న్యాయసహాయాన్ని పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.న్యాయమూర్తి జి.భానుమతి ఈ సందర్శన ద్వారా అనాథాశ్రమాల జీవిత నాణ్యత మెరుగుపరచడం కోసం అనేక సూచనలు అందించారు.

## ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి 17

టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సతీష్ వ్యవహరించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షకు కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు మరియు ఖమ్మం జిల్లా టి ఎన్ జీవో అడహక్ కమిటీ కన్వీనర్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు, సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ రోజు ఖమ్మం జిల్లా యూనియన్ కార్యాలయంలో టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నియమించ బడిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ మరియు కస్తూరి వెంకట్ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు ఖమ్మం జిల్లా నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టిజేఏస్ చైర్మన్ మారం జగదీశ్వర్ %఑% కార్యదర్శులు ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లు నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని అభినందించారు ఉద్యోగుల సమస్యలపై పూర్తి స్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శిలుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్ర మల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీగా టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, %వాని%. రహీమ్ ఖాన్, వాసాల శ్రీను బి, నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర రామయ్య గంగవరపు బాలకృష్ణ, జడ్, ఎస్.జైపాల్ విజయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంల వణ్యవసాయ మార్కెట్ కమిటీల ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి మరియు వారికార్యదర్శి ఎండి ఫన్యుద్ధిన్ (ముక్రమ్) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు, ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్, ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి కుమార్ పాల్గొని శుభకాంక్షలు తెలియజేసారుఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాలతో నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యవర్గానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టి.జె.ఏ.సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి పి.ఆర్.టి.యు యూని యన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూ టీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, టి.పి. టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగిరెడ్డి, ఎస్, విజయ్ ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి.సూర్యప్రకాష్ రావు రెవిన్యూ అసోసి యేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి పంచా యతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేష్, ఎంపీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు సామినేని భవాని, ఉల్లంగి పద్మ మొదలగు వారు